

## పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

**ప్రజాశక్తి-నెల్లూరు** :నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను కమిషనర్ వికాస్ మర్మత్ గురువారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. స్థానిక వెంకటేశ్వర పురం గాంధీ గిరిజన కాలనీ, ఇసుక డొంక, రంగనాయకుల పేట తదితర ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ సిటీ ప్లానర్ దేవీ కుమారి, ఇతర అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంలో తనిఖీ చేస్తున్న కమిషనర్

# పేదల ఇళ్లు కూల్చివేత దారుణం

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి-నెల్లూరు**

నగర నియోజకవర్గ పరిధిలోని 53 డివిజన్ ప్రాంతం వెంకటేశ్వరపురం మెయిన్ రోడ్డు సమీపంలో నిరుపేదలు, బలహీన వర్గాలకు చెందిన వారు గడచిన 60 ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తుంటే అటువంటి ఇళ్లను అధికారులు కూల్చివేయడం దుర్మార్గమంటూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సిటీ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గురువారం సిపిఎం నగర కమిటీ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాధితులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర నియోజకవర్గ పరిధిలోని నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేయడాన్ని వైసిపి ప్రభుత్వం ఆనవాయితీగా పెట్టుకుందన్నారని విమర్శించారు. వెంకటేశ్వరపురం ప్రాంతంలోని అధికారులు దౌర్జన్యంగా తొలగించిన ఇళ్లకు నిరుపేదలు ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నారని, విద్యుత్తు బిల్లులు చెల్లిస్తున్నా ఎటువంటి నోటీసులు వారికి అందజేయకుండా అధికారులు ఆ ప్రాంతానికి విచ్చేసి మీ ఇళ్లను తొలగించి వేస్తాం.. ఈ ప్రాంతాన్ని ఖాళీ చేసి వెళ్లాలంటూ చెప్పి తీవ్ర భయాందోళనలకు గురి చేయడం సరికాదన్నారు. స్థానికంగా ఉన్న అధికార పార్టీకి చెందిన నాయకులు సచివాలయ సిబ్బందిని నిరుపేదల ఇళ్ల వద్దకు పంపించి ఇటువంటి ప్రకటనలు చేయించడం ఎంత వరకు న్యాయమన్నారు. ఇప్పటికే మైపాడు రోడ్డు ప్రాంతంలో వందలాది నివాసాలను దౌర్జన్యంగా కూల్చివేశారన్నారు. రంగనాయకుల పేట వారధి సెంటర్లో కూల్చివేసిన ఇళ్లకు సంబంధించిన బాధితులకు జిల్లా అధికారులు ఇప్పటి వరకు ఎటువంటి ప్రత్యామ్నాయ స్థలాలు చూపలేదన్నారు. జిల్లా అధికారులు నియమనిబంధనలు పాటించకుండా , ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లకుండా కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నిరుపేదల ఇళ్లను కూల్చివేయడమే ధ్యేయంగా వైసిపి పాలకులు ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజల ఇళ్ల స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలంటే ప్రభుత్వం భూ సేకరణ చట్టాన్ని అనుసరించి నిరుపేదలకు నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈ సమస్యను జిల్లా అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఇళ్లను కోల్పోయిన బాధితులకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, అదే సమయంలో బాధితులు నిరుపేదలు కావడంతో వారందరికీ నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు ఇళ్లను కూల్చివేసే సమయంలో బాధిత కుటుంబాలతో చర్చలు నిర్వహించి, వారి అనుమతితోనే స్థలం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం.ప్రసాద్,శాఖా కార్యదర్శి నక్కా వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు భయ్యన్న, కోమలి, నాగభూషణమ్మ,రాజేంద్ర ప్రసాద్ మరియు బాధితులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

## 'జగనన్న ఆరోగ్య సురక్ష'పై సూచనలు

**ప్రజాశక్తి-నెల్లూరు**

రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 15 నుంచి నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ముందస్తు చర్యలు పటిష్టంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్‌రెడ్డి కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధన, మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం అమలు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు, ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం అమలు, మనబడి నాడు నేడు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా జరుగుచున్న పనుల పురోగతి, జగనాన్నకు చెబుదాం కార్యక్రమం అమలు తదితర అంశాలపై చేపట్టాలసిన చర్యలు, పురోగతి పై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం కలెక్టర్ ఎం హరినారాయణన్, జెడ్పి సిఇఒ చిరంజీవి, డి.ఆర్.డి.ఏ పిడి సాంబశివారెడ్డి, డీఈఓ గంగా భవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, డిఎం అండ్ హెచ్ఓ డా. పెంచలయ్య, డిసిహెచ్ ఎస్ రమేష్ నాథ్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన, పురపాలక శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్, జిల్లా ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాల్సిందే..!

### డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

**ప్రజాశక్తి-కందుకూరు**

విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఎన్ శ్రీనివాసులు, ఎం.వి. రమణలు విమ ర్శించారు. జిల్లాలో విద్యారంగ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 5 నుంచి 10 వరకు జరుగుతున్న జీబు జాతా గురువారం కందుకూరు చేరింది. కందుకూరు పట్టణంలో టి ఆర్ ఆర్ కాలేజీ వద్ద ఉన్న ఎస్సీ కాలేజీ హాస్టల్ విద్యార్థినుల లతో, గుడ్లూరు రోడ్ లోని ఆక్స్ వర్డ్ కాలేజీ విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పామూరురోడ్డు చౌరస్తాలో జాతాను ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వేళ నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చారని, ఆచరణలో విస్మరిం చారని విమర్శిం చారు. రాష్ట్రంలో నేటికీ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయలేదని, నిరుద్యోగుల ఆశలను వమ్ము చేశారని విమర్శించారు. కేంద్ర, ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని పేర్కొన్నారు. కందు కూరు నియోజ కవర్గం లో రామాయపట్నం పోర్టు పరిధిలో పరిశ్ర మలను స్థాపించి స్థానికులకు ఉద్యోగాలు ఉపాధి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆక్స్ వర్డ్ కాలేజీలో

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

కాలేజీ విద్యార్థులు ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీనివాసులు మాట్లాడారు. కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు విద్యారంగానికి కేటాయింపులు తగ్గించి కార్పొరేట్లకు విద్య మొత్తాన్ని అప్పజెప్పాలని ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది జరిగితే గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలో ప్రభుత్వ పరిధిలో ఇంజనీరింగ్ కాలేజీ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా కందుకూరు పట్టణ కమిటీ జీబు యాత్రకు సంఘీభావం తెలిపింది. ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్.కే. మున్వర్ సుల్తానా, ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వి.నరేంద్రబి. బాలాజి, ఎన్. సుమంత్, డివైఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బి.పి నరసింహ, జిల్లా నాయకులు వంకదారి శ్రీనివాసులు,పి. నరసింహ, గోను.చైతన్య, ఎస్ఎఫ్ఐ కందుకూరు పట్టణ కమిటీ నాయకులు జయ కుమార్, షాలెం, ఐద్వా పట్టణ నాయకులు ఎం పద్మ, ఎస్ కే మల్లిక ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కమిషనర్ వికాస్ మర్మత్

**ప్రజాశక్తి-నెల్లూరు**

వాయుకాలుష్యానికి కారణమయ్యే కర్బన ఉద్గారాల వినియోగంపై ప్రజలంతా చైతన్యం పొంది పర్యావరణ సమతుల్యతను కాపాడాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పులు, మంత్రిత్వ శాఖ జాతీయ, రాష్ట్ర, పట్టణ స్థాయిలో ప్రతి ఏటా సెప్టెంబర్ 7వ తేదీన నిర్వహించే నిర్మలమైన ఆకాశం కోసం స్వచ్ఛ వాయువులు లో భాగంగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ ర్యాలీ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వి.ఆర్.సి కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ నగరంలో స్వచ్ఛమైన వాయు పరిస్థితులను పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ వ్యర్థాలను, పోగుపడిన చెత్తను తగలబెట్టడం మాను కోవాలని, అనవసరంగ ఏ.సి వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, సంప్రదాయేతర ఇంధన వనరుల వాడకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై పౌరులంతా బాధ్యతగా మెలిగి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని వారు ఆకాంక్షించారు. ర్యాలీలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, ఎస్.ఈ సంపత్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సిటీ ప్లానర్ దేవి కుమారి, ప్రసాద్ సచివాలయం కార్యదర్శులు, నగర పాలక సంస్థ ఇండోర్, ఔట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువజనోత్సవాలు ప్రారంభం

**ప్రజాశక్తి-నెల్లూరు** :యువతలో జాతీయ సమైక్యత, మతసామరస్యం, ధైర్య సాహసాలు, సోదర భావం పెంపొందించడమే యువజన ఉత్సవాల ప్రధాన లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. గురువారం నగరంలోని అంబేద్కర్ భవన్లో స్వామి వివేకానంద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ 1955 సంవత్సరం నుంచి జాతీయస్థాయి యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయిలో ఆంధ్ర రాష్ట్ర గౌరవాన్ని ఇనుమడింపచేయాలని ఆమె ఆకాంక్షించారు. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెట్నల్ సిఇఒ నాగరాజకుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

## ట్రాక్టర్ బోల్తా -యువకుడు మృతి

**ప్రజాశక్తి - లింగసముద్రం :** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగపడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మాలకొండ రాయునిపాలెం గ్రామంలో గురువారం జరిగింది.వివరాల మేరకు తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన కసిరెడ్డి శ్యామ్ మాల కొండరాయునిపాలెం గ్రామానికి చెందిన పొలంలో సేద్యం చేసిన అనంతరం తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో అదుపు తప్పి ట్రాక్టర్ ముక్తేశ్వరం చెరువులో బోల్తాకొట్టింది. అక్కడిక్కడే చనిపోయారు. శ్యామ్ మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీగా విలపిస్తున్నారు. తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

ట్రాక్టర్ బోల్తాకొట్టిన దృశ్యం

## కృష్ణాష్టమి వేడుకలు

**ప్రజాశక్తి - లింగసముద్రం**

కృష్టాష్టమి వేడుకను లింగసముద్రం పంచాయితీలోని లింగసముద్రం, గోపాల నగర్‌లో ఘనంగా నిర్వహించారు. గురువారం ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు, యువకులు పెద సంఖ్యలో పాల్గొన్నారు.అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం కోటయ్య సమాధి వద్ద యువకులు కేక్ కట్ చేసి అందరికి పంచారు. అనంతరం ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని ఏర్పాట్టు చేశారు.ట్రాక్టర్‌లో శ్రీకృష్ణుడిని అలంకరించి ఊరేగింపు చేశారు.

లింగసముద్రంలో...

**పొదలకూరు** :పట్టణంలోని అమరావతి లిటిల్ ఛాంప్స్ స్కూల్లో కష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కరెస్పాండంట్ కె సురేష్ కష్ణభగవానుడి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.... విద్యార్థులు శ్రీ కష్ణుడు, గోపికలు వేషదారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాద ్యాయులు, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



పొదలకూరులో..

## 'జోడో యాత్ర' వార్షికోత్సవం

### నగరంలో కాంగ్రెస్ ర్యాలీ

**ప్రజాశక్తి-నెల్లూరు** : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఏడాది అయిన నేపథ్యంలో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా భవన్‌లో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇందిరా భవనం నుంచి గాంధీ బొమ్మ వరకు ర్యాలీ చేపట్టారు. గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ కండువా కప్పి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భం గా చేవూరు దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ సెప్టెంబర్ 7, 2022న జోడో యాత్ర ప్రారంభించారన్నారు. తమిళనాడులోని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర చేసి కొన్ని కోట్ల మందిని వ్యక్తిగతంగా కలిసి వారి జీవిత స్థితిగతులను పరిస్థితులను తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమానికి సిటీ ఇంచార్జ్ ఫయాజ్ , పిసిసి అధికార ప్రతినిధి ఎల్ సురేష్ బాబు,డిసిసి ఉపాధ్యక్షులు బాల సుధాకర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి నట్రంబాక మోహన్ రెడ్డి , డిసిసి ప్రధాన కార్యదర్శి షేక్ హుస్సేన్ భాష, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దుద్దలూరు రమేష్ నాయుడు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గణేష్ బాబు, కావలి నియోజకవర్గ చింతాల వెంకట్రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నసీమా, యూత్ కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు రాజేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మహేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మోహన్ ఉన్నారు.

కాంగ్రెస్ ర్యాలీ దృశ్యం

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాశక్తి-కందుకూరు** :వలేటివారిపాలెం మండలం పోకూరు పంచాయతీ లోని కుమ్మరిపాలెంలో గల్లా మాల్యాద్రి కుమారుడు బ్రహ్మ తేజ, అమూల్య వివాహానికి కందు కూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై వధూ వరులను ఆశీర్వ దించారు. మాజీ ఎఎంసి చైర్మన్ ఘట్టమనేని చెంచు రామయ్య, ఘట్టమనేని లక్ష్మీ నరసింహం, నల్లమోతు రవీంద్ర, నాళం చెన్నకేశవులు ఉన్నారు.

## ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు

**ప్రజాశక్తి-కందుకూరు** :ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటిఐ)లో కందుకూరులో 2023-2024 ఏడాదికి గానూ వివిధ ట్రేడులలో మిగిలిన ఖాళీలకు నాలుగో విడత ప్రవేశాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పిన్సిపల్ ప్రభుత్వ పారి జె హెచ్ హర్షవర్ధన్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 19వ తేదీ సాయంత్ర 6:00 గం:లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## 9న ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ,చెన్నై గ్లోబల్ హెల్త్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ శనివారం ఉచిత లివర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ వి సాకేత్ తెలిపారు. 9వ తేదీ ఉదయం 10 గంటలకు కందుకూరు త్యాగరాజ స్వామి గుడి వద్ద ఉన్న శ్రీమతి వి సుబ్బలక్ష్మి మెమోరియల్ ఆస్పత్రి క్యాంపును ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించనున్నారు. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ వైద్య నిపుణులు డాక్టర్ పివి రజినీకాంత్ పాల్గొంటారని తెలిపారు. ఫ్యాటీ లివర్ ఉన్న వారికి ఫైబ్రో స్కాన్ పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని డాక్టర్ సాకేత్ తెలిపారు. ఈ

**Before The Honourable Deputy Registrar of Chits at Nellore**
(Application for reference of a Dispute)
**Dispute No. 05 of 2023**
**M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd.,** Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Kandikattu Sai Chand** and 4 Others ... Opponents.
**Notice**
To,
Opp-1. **Kandikattu Sai Chand** Alias **Naga Sai Lakshmi Chandu,** S/o **Suresh Kumar,** Occ: Business. (Mani Auto Finance & Consultant), Resident of D.No. 17-1-1358, Near Narasimha Swamy Temple, Danduvari Street, Nellore City, SPSR Nellore District -524001.
Opp-2. **Pulivarthi Bhaskar Rao,** S/o **Raghavaiah Naidu,** Occ: Lecturer (Hindi), J.B. College, Kavali Town, SPSR Nellore District. Resident of D.No. 9-25-60c/1, North Janathapeta, Near J.B. Garden, Kavali Town, SPSR Nellore District.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
**జలదంకి సురేష్ బాబు,** బి.కాం., ఎల్.ఎల్.బి., డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

**Before The Honourable Deputy Registrar of Chits at Nellore**
(Application for reference of a Dispute)
**Dispute No. 04 of 2023**
**M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd.,** Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Kappa Hari Babu** and 3 Others ... Opponents.
**Notice**
To,
Opp-2. **Meriga Jeevan Kumar Ayyappa,** S/o **Lakshmi Narasimham,** Occ: Jr. Assistant, Govt High School, Sullurpet, Tirupati District. Resident of D.No. 4-7-181, Shiridi Sai Nagar, Near Sai Baba Temple, Nazeer Thota, SPSR Nellore District.
Opp-4. **Revur Srinivasulu,** S/o **Sankaraiah,** Occ:Plice Conistable,Gudur-1 Town, Tirupathi District, Resident of Harijanawada, Rapur Village, Rapur Mandal,SPSR Nellore District.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
**జలదంకి సురేష్ బాబు,** బి.కాం., ఎల్.ఎల్.బి., డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

**Before The Honourable Deputy Registrar of Chits at Nellore**
(Application for reference of a Dispute)
**Dispute No. 01 of 2023**
**M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd.,** Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City., Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Zadda Ravindra Kumar** and 5 Others ... Opponents.
**Notice**
To,
Opp-6. **Shaik Rahamthulla,** S/o **Dadmiya Vuruf Bajan,** Occ: Resident of D.No. 25/2/453, 10th Street, Lake View Colony, Podalakur Road, Nellore City, SPSR Nellore District.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
**జలదంకి సురేష్ బాబు,** బి.కాం., ఎల్.ఎల్.బి., డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

## ఘనంగా అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి

**ప్రజాశక్తి- కందుకూరు**

అశేష భక్తజనుల మధ్య అంకమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది . వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి స్వీయ పర్యవేక్షణలో అత్యంత వైభవ పేతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి భక్తజనులు అశేషంగా దేవాలయానికి తరలివచ్చారు. దేవాలయ ప్రాంగణమంతా భక్తజన సందోహంతో కిక్కిరిసింది. అమ్మవారి దేవాలయాన్ని పలు రకాల పూల మాలలతో అందంగా తీర్చిదిద్దారు. ముందుగా దేవాలయంపై కలశ ప్రతిష్ట చేసి ,అనంతరం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వేద పండితులు పూర్తి చేశారు .అమ్మవారిని దర్శించడానికి వేలాది మంది భక్తులు ఉదయం 11. గంటల నుండే క్యూ లైన్లలో బారులు తీరారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాలను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆసాంతం పర్యవేక్షించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం దంపతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ లింగయ్య నాయుడు, దేవస్థాన పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎంఎల్ఎతో మాజీ ఎంఎల్ఎ దివి శివరాం

**IN THE COURT OF THE 5th ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA**
**O.S.No.897 / 2022**
Between:
**Kovvuri Veera Raghava Reddy** ...Plaintiff
and
**Rajavarapu Sirisha** ...Defendant
**Defendant:**
**Rajavarapu Sirirha,**
D/o. Subbarayudu, aged 42 years, Hindu, working as Staff Nurse in Primary Health Centre, Kanumuru Village, R/o. Kanumuri Village, Venkatachalam Mandal, Nellore Dist.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**18-09-2023** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
**దండంగి రామారావు,** అడ్వకేట్
**డో.నెం.1-212, తిమ్మాపురం, కాకినాడ**
**సెల్: 9912619911**

**Before The Honourable Deputy Registrar of Chits at Nellore**
(Application for reference of a Dispute)
**Dispute No. 17 of 2023**
**M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd.,** Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City., Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Muthu Suman** and 4 Others ... Opponents.
**Notice**
To,
Opp-1. **Muthu Suman,** S/o **Madhavaiah,** Occ: Business, resident at D.No. 7/888, Atmakur Busstand, Woodhouse Sangam, Nawabpeta-524002, SPSR Nellore District.
Opp-4. **Chalamacharla Malakondaiah,** S/o **Sivaiah,** Occ: Driver, APSRTC, Nellore, resident at Sangamkodavullur Post, Mullakata sangam, Kodavaluru-524316, SPSR Nellore District.
Opp-5. **Eduru Ramamohan,** S/o **Balaiah,** Occ: Police Conistable, Vidavalur, resident at Allipuram Bit-2, Allipuram-524002, SPSR Nellore District.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
**జలదంకి సురేష్ బాబు,** బి.కాం., ఎల్.ఎల్.బి., డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

**Before The Honourable Deputy Registrar of Chits at Nellore**
(Application for reference of a Dispute)
**Dispute No. 230 of 2020**
**M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd.,** Branch at Buchireddy Palem SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Dabbugottu Venkateswarlu** and 3 Others ... Opponents.
**Notice**
To,
Opp-1. **Dabbugottu Venkateswarlu,** S/o **Vengaiah,** Occ: S.G.T. M.P.P. School, Iskapalem, Buchireddypalem Mandal, SPSR Nellore District. R/o D.No. 1-5-133, Balakrishna Reddy Nagar, Opp. M.P.P. School, Buchireddypalem, SPSR Nellore District.
Opp-2. **Mannepalli Vijaya Kumar,** S/o **Ramanaiah,** Occ: S.G.Teacher, M.P.P. School, Buchireddypalem Mandal, SPSR Nellore District. R/o Bombay Raod, Puchalapalli Sundaraiah Nagar, SPSR Nellore District.
Opp-3. **Shaik Khaja Rasool,** S/o **Khadar Basha,** Occ: S.G.T. M.P.P. School, Yepilagunta, Marripadu Mandal, SPSR Nellore District. R/o D.No. B8/314, Jinigala Vari Veedhi, Kasipalem, Buchireddypalem, SPSR Nellore District.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
**జలదంకి సురేష్ బాబు,** బి.కాం., ఎల్.ఎల్.బి., డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

**Before The Honourable Deputy Registrar of Chits at Nellore**
(Application for reference of a Dispute)
**Dispute No. 03 of 2023**
**M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd.,** Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City., Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.
Versus
1. **Shaik Shaziakausar** and 5 Others ... Opponents.
**Notice**
To,
Opp-1. **Shaik Shaziakausar,** W/o **Samdani,** Occ: Private Employee, Nellore City. Resident of D.No.25-3-1208, 11th Street, Pragathi Nagar, Podalakur Road, Andrakesari Nagar, Nellore City, SPSR Nellore District.
Opp-2. **Shaik Samdani,** S/o **Abdul Jabbar,** Occ: Private Employee, Nellore City. Resident of D.No.25-3-1208, 11th Street, Pragathi Nagar, Podalakur Road, Andrakesari Nagar, Nellore City, SPSR Nellore District.
Opp-5. **Shaik Shafi,** S/o **Chote Saheb,** Occ: Gardener, Govt. Jr.College, Sullurpet, Tirupati District. Resident of D.No. 3-432, Tekkemitta, Maseedh Back Side, Dargamitta, Nellore City, SPSR Nellore District.
Opp-6. **Kandipati Lakshman Rao,** S/o **Kondaiah,** Occ: Business (Sri Tanishika Diagnostics), Nellore District. Resident of Pothireddy Palem Village, Kovur Mandal, SPSR Nellore District.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
**జలదంకి సురేష్ బాబు,** బి.కాం., ఎల్.ఎల్.బి., డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన సప్నిక్తర వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మైపాడు గ్రామంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు విచ్చేసి లక్ష గడప కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ప్రసన్నను అభినందించారు. వారి సందేశాలలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అవి ప్రజలకు అందుతున్న తీరు ప్రజల నుండి వస్తున్న స్పందన వివరించారు . ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గడపగడపకు నిర్వహించిన మన ప్రభుత్వ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి అపూర్వ స్పందన లభించినట్లు తెలిపారు. నియోజకవర్గం లో కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు, కొడవలూరు, బుచ్చి మండలాల నుంచి అధిక సంఖ్యలో వైకాపా నేతలు కార్యకర్తలు తరలివచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, మైపాడు స్థానిక నేత దువ్వూరు కళ్యాణ రెడ్డి,నల్లపరెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, మావులూరు శ్రీనివాసులు రెడ్డి,విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రసన్న

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: భారతీయ జీవిత బీమా సంస్థ 1956లోరూ. 5 కోట్ల మూలధనంతో ప్రయాణం మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తుందని ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ మెహర్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో బీమా ముగింపు వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారోత్సవాలను సెప్టెంబర్ ఒకటి నుండి 7వ తేదీ వరకు 67వ బీమా వారోత్సవాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఒకటవ తేదీ జ్యోతి ప్రజ్వలన నాలుగో తేదీ పట్టణంలో ఉన్నటువంటి గవర్నమెంట్ హై స్కూల్ పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఐదవ తేదీ ఉద్యోగులకు, ఏజెంట్ మిత్రులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. గురువారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐదుగు శ్రీనివాసులు బాలికోన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏబీఎన్ శివకుమార్ యూనియన్ అధ్యక్షులు శ్యాం ప్రభాకర్, బ్రాంచ్ ఆఫీసర్లు నాగరాజు దశయ్య ఆఫీసు సిబ్బంది. మస్తాన్, టి.రమేష్ రమాదేవి, ప్రవీణ్,డెవలప్మెంట్ ఆఫీసర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న దృశ్యం

## అక్రమ కేసులు ఎత్తేయాలి

ప్రజాశక్తి-కావలి: అక్రమ కేసులను ఎత్తేయాలని సామాజిక కార్యకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చాకలకొండ శారద ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. వివరాలవేశారు.. మణిపూర్ మారణకాండపై నిజనిర్ధారణ జరిపేందుకు ' ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ' ఒక కమిటీగా ఏర్పడింది. మణిపూర్ సందర్శించి, అన్ని కోణాల్లో అక్కడ మే3 వతేదీ నుంచి తాజాగా జరుగుతున్న దుర్ఘటనలపై విచారణ జరిపి నివేదికను సమర్పించారని, వారిపై డబుల్ ఇంజిన్ సర్కార్ పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 'నిజంచెప్పడమే నేరంగా' భారతీయ నియంత పాలనలో పరిగణించి,ఆ పత్రికా ప్రముఖులపై కేసు నమోదు చేసిన మణిపూర్ డబులింజన్ ప్రభుత్వం ! ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛను కాలరాయడమే నన్నారు. మే మూడు పూర్వమే మణిపూర్ కుకీ అల్ప సంఖ్యాక గిరిజన తెగ పై అక్కడి బిజెపి ప్రభుత్వ అండదండలతో మెజారిటీ వర్గమైన మైతీలు గూండాహననాలు , ఇన్నులు తగులబెట్టి ,మహిళలను నగ్నంగా ఊరేగింపు, గ్యాంగ్ రేప్ చేసి చంపి, అక్కడ తండ్రి తమ్ముళ్లను ఘోరంగా చంపేసిన ' ఆ ప్రభుత్వానికి నేరంకాలేదు' , అక్కడి ప్రజల సమాచార హక్కుకు భంగం కల్గిస్తూ, ఇంటర్నెట్ ను నెల తరబడి నిలిపివేసినా పట్టలేదన్నారు. జరిగిన దుశ్చర్యల వర్గపు వీడియో వైరల్ అవ్వ, దేశవ్యాప్త నిరసనలు జరిగినా లెక్కలేదన్నారు అక్రమ కేసులను తక్షణమే మణిపూర్ సర్కార్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయాలన్నారు.

## తహశీల్దార్కు వినతి

ప్రజాశక్తి-సంగం: స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో బుధవారం జరిగిన సంఘటనపై టిడిపి నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్కు వినతిపత్రం సమర్పించారు.పిఎసిఎస్ కార్యాలయం లో అనధికారిక సమావేశంలో పాల్గొన్న వాలంటీర్లు,అధికారులను సస్పెండ్ చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి పిఎసిఎస్ కార్యాలయం లో అనధికారికంగా అధికార పార్టీ నాయకులు వాలంటీర్లతో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోక పోవడం దారుణమన్నారు.నిన్నటి రోజున తమ నాయకులు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పిఎసిఎస్ కార్యాలయంలో జరుగుతున్న వాలంటీర్ల సమావేశాన్ని బహిర్గతం చేశారని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, నియోజకవర్గ మహిళా నాయకురాలు మంజుల నాయుడు, కాకు వెంకటేశ్వర్లు, విజయ కష్ణ రెడ్డి, శ్రీనివాసులు, శ్రీధర్, శ్రీనివాస చౌదరి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

## వలంటీర్లపై బురదచల్లడం సరికాదు

ప్రజాశక్తి-సంగం: రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న సేవ చేస్తున్న వాలంటీర్లపై వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి విమర్శలు చేశారని, వారు చేస్తున్న సేవలు రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని, అటువంటి వాలంటీర్లపై బురద చల్లడం సరికాదని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.సంగం పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలందరి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం గత సంవత్సరం రోజులుగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలం వాలంటీర్లతో, సమీక్ష నిర్వహించుకుంటున్నామన్నారు.అంతేకాక ఆత్మకూరు నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు వాలంటీర్, వీఆర్ఓలను ప్రతి గడపకు వెళ్లి రెవెన్యూ సమస్యలను తెలుసుకుని జాబితాలను సిద్ధం చేయాలని సూచించి ఉన్నామన్నారు. వాటిని కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ

## పౌష్టికాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కావలి రూరల్: జాతీయ పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని చెంచు గాని పాలెం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఒ సౌజన్య పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఏటా సెప్టెంబర్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు జాతీయ పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార ఆవశ్యకతను వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు గల ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవచ్చు వైద్య సిబ్బంది ఐసిడిఎస్ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ విజయలక్ష్మీ, ఎఎన్ఎం కె.సుహాసిని, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిడిపిఒ

# సమస్యలు పరిష్కరించాలని జీపుజాతా

ఉదయగిరిలో మాట్లాడుతున్న నాయకులు

**ప్రజాశక్తి-మర్రిపాడు**

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగ విద్యారంగ సమస్యలపై జిల్లాజీపు జాతయాత్ర గురువారం మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులను సమావేశపరిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, రమణ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో బాలికల హాస్టల్లో వార్డెన్ లేరని, మంచినీటి సమస్య వెంటాడుతుందని వారికి వివరించారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల తర్వాత ప్రస్తుత ధరలతో ఏమాత్రమూ సంబంధం లేకుండా అరకొర మెస్ ఛార్జీలను పెంచారన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు పూర్తిగా ఇవ్వడం మరిచారని, రెగ్యులర్ సిబ్బంది లేక నాలుగు హాస్టల్స్ కు వార్డన్ లను ఇన్చార్జిలుగా నియమించి విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా మరిచారన్నారు. హాస్టల్లో తాగునీరు తలుపులు, కిటికీలు, స్నాన బోధలు చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. సమస్యల ను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు గౌరవరం శ్యామలమ్మ, మూలి ప్రమీల పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

జిల్లాలో విద్యారంగ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్5 నుంచి 10 వరకు జరుగుతున్న జీపు జాతా గురువారం మధ్యాహ్నం ఆత్మకూరు మండల కేంద్రం చేరుకుంది. ఆత్మకూరు ఎస్ఎఫ్ఐ శాఖ వారికి పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ కాలేజీ స్కూల్ వద్ద విద్యార్థులు స్వాగతం పలికారు .జాతాలో. ఈ సందర్భంగా జాతాను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీను , ఆత్మకూరు ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ మాట్లాడారు.ఈ జాతాలో ఎస్ఎఫ్ఐ , జిల్లా నాయకులు వి నరేంద్ర, బి.బాలాజీ, ఎన్.సుమంత్, డివైఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బి.పి నరసింహ, కార్యదర్శి రమణ, జిల్లా నాయకులు వంకదారి శ్రీనివాసులు, ఖాదర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఉదయగిరి**

విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపుజాత కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గురువారం బస్టాండ్ సెంటర్ లో పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు నినాదాలతో బస్టాండ్ సెంటర్ను హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాడు-నేడు పనులను ప్రభుత్వ హైస్కూల్ కు కల్పించి పనులను పూర్తి చేయాలని అదేవిధంగా మూసివేసిన బీసీ హాస్టల్లను యధా విధంగా ప్రారంభించాలన్నారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. శ్రీనివాసులు, ఎం.హరి, డివై ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ఎంవి రమణ, బి నరసింహ, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కాకు వెంకటయ్య, బత్తుల నాగరాజు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# శంఖారావాన్ని జయప్రదం చేయండి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

**ప్రజాశక్తి-కావలి రూరల్**

అగ్రిగోల్డ్ బాధితుల అందరికీ డిపాజిట్లు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల15వ తేదీన విజయవాడలో జింఖానా గ్రౌండ్లో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కసాయి వీధిలోని సిపిఎం ఆఫీసులో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ ఏజెన్సీస్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడుతూ పిల్లల చదువులకు ఉపయోగపడతాయని కొందరు ఇంట్లో ఆడబిడ్డ పెళ్లికి సాయపడుతుందని మరికొందరు అనారోగ్య పరిస్థితుల్లో ఆదుకుంటాయన్నారు. ఇంకొకరు అదనపు వడ్డీ వస్తుందని ఆశతో లక్షలాదిమంది మహిళలు పొదుపునకు దగ్గరి మార్గంగా భావించిన నిరుపేద శ్రామిక ప్రజలు తమ చిరు వ్యాపారాలకు ఉపయోగపడతాయన్నారు. వీధి వ్యాపారాలు వద్ధాప్యంలో తోడ్పాటు అవుతాయని విశ్రాంత ఉపాధ్యాయులు నమ్మి దాచుకున్న సొమ్మును కొల్లగొట్టి కటిక మోసానికి పాల్పడ్డ ఆర్థిక నేరగాళ్ల పాలకుల నేతల మాట నమ్మి ఓట్లు వేసి గెలిపించిన లక్షలాదిమంది అగ్రిగోల్డ్ బాధితుల ఆక్రందనాలు ముఖ్యమంత్రి మంత్రులకు శాసనసభ్యులకు పార్లమెంటు సభ్యులకు వినిపించడం లేదన్నారు. నేటి సిఎం చెప్పిన మాట ఈరోజుకి పూర్తిగా నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాలాద్రి తన సంఘీభావం తెలియజేశారు.కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధిత సభ్యులు టీవీ ప్రసాద్, ఎస్

## 341మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సమీకత గిరిజనాభివద్ధి సంస్థ (యానాదులు) వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు అభిరామ్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్స్, అనసూయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, నెల్లూరు వారి సౌజన్యంతో ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం గ్రామంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్యశిబిరాన్ని ఆత్మకూరు జెడ్పీటీసీ సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రయివేట్ ఆసుపత్రుల సంయుక్త భాగస్వామ్యంతో ఉచిత వైద్యశిబిరం ద్వారా అనేక రకాల వ్యాధులకు చికిత్స అందించడం జరగిందని వివరించారు. 138 రకాల వ్యాధులకు, ఒక సంవత్సరం పాటు వైద్యసేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి వైద్యశిబిరాల ద్వారా సేవలు అందిస్తున్న వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో ఈసీజీ, బీపీ, షుగర్, పీఎఫ్ టీ పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. అభిరామ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఏజి సంబంధ్, డాక్టర్ పూజిత కనుపర్తి, డాక్టర్ సుభాష్, డాక్టర్ మౌనిక, మహిమలూరు పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ టీజె దేవానంద్, అనుసూయ ఆసుపత్రిలో డాక్టర్లు సంధాని, రిషిత, సల్మాలు హాజరై రోగులకు వైద్యసేవలు అందించారు. క్యాంపు కో ఆర్డినేటర్లుగా వై మహేష్, సుబహాన్, డివిజనల్ టీం లీడర్ గా వై కోటేశ్వరరావులు వ్యవహరించి రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## ధర్నాను విజయవంతం చేయండి.

ప్రజాశక్తి-బిట్రగుంట: స్థానిక రైల్వే స్టేషన్లో ఉన్నటువంటి కనీస సౌకర్యాలను తొలగించడం పట్ల బిట్రగుంట రైల్వే అభివద్ధి కమిటీ, శుక్రవారం నాడు జరిగే నిరసన ధర్నాను విజయవంతం చేయాలని బిట్రగుంట రైల్వే అభివద్ధి కమిటీ ప్రతినిధులు షేక్ నూరుద్దీన్, బత్తల రవిచంద్ర,నూకసాని శ్రీనివాసులు, దాసరి సునీల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిట్రగుంట ఖ్యాతిని క్రమంగా తగ్గించే పనిలో రైల్వే శాఖ పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉందన్నారు.కార్యక్రమంలో వ్యాపార సంఘ నాయకులు పుల్లా రెడ్డి , ఇమ్మిడిశెట్టి శ్రీనివాసులు, సూర్యనారాయణ, పద్మావతి క్లాత్ మర్చంట్ ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు,షేక్ షఫీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమ చట్టాన్ని కాపాడాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని కాపాడాలని, కార్మికులందరికీ మెరుగైన పద్ధతిలో సంక్షేమ పథకాలు అందించాలని అర్హులైన భవననిర్మాణ కార్మికులందరికీ పెన్షన్ వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సెప్టెంబర్ 14వ తేదీన నెల్లూరు ముత్తుకూరు బస్టాండ్ సెంటర్లో జరిగే భవన నిర్మాణ కార్మికుల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు ఇందుకూరుపేట నాయకులు ఎస్కే చాన్ బాషా పిలుపునిచ్చారు. సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ కమిటీ బహిరంగ సభ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.


వాల్పోస్టరును ఆవిష్కరిస్తున్న దృశ్యం

## విద్యాభివృద్ధికి విశేష కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల మధ్య విద్యాభివద్ధిలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, అప్పుడే విద్యా ప్రమాణాల స్థాయి పెరుగుతుందని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రయివేట్ విద్యా సంస్థల అసోసియేషన్ అపస్మా ఆధ్వర్యంలో స్థానిక ఆల్ ఖైర్ ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం కు ఎమ్మెల్సీ పి చంద్రశేఖర్ రెడ్డి, సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివద్ధికి విశేష కషి చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల అభివద్ధికే కాకుండా ప్రైవేట్ విద్యా సంస్థల మనుగడకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, అందులో భాగమే అమ్మ ఒడి పథకం అందరికి వర్తింపజేస్తున్నారన్నారు.కార్యక్రమంలో ఎంఇఒలు షేక్ మస్తాన్ వలి, తోట శ్రీనివాసులు, జిల్లా కోఆప్షన్ సభ్యులు తాజ్జుద్దీన్, ఓబుల్ రెడ్డి, శ్రీధర్ రామ్మోహన్ రెడ్డి, రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## షేక్ పర్వీన్కు డాక్టరేట్

ప్రజాశక్తి-కోవూరు :నెల్లూరు రూరల్ మండల పరిధిలోని అల్లీపురం గ్రామానికి చెందిన పూర్వ జిల్లా జడ్జి యూసఫ్ కుమార్తె షేక్ పర్వీన్కు నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. జంతు శాస్త్ర విభాగంలో చేపల జీవ రసాయనిక క్రియల్లో ఎంజైముల పాత్ర పై ఆమె పరిశోధన చేశారు .ఆమెకు గైడ్గా డాక్టర్ కె.వీరయ్య వ్యవహరించారు. డాక్టరేట్ పొందిన పర్వీన్ను బంధుమిత్రులు అభినందించారు.

### పలుచోట్ల కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: పట్టణంలో పలు శ్రీకష్ణ మందిరాలలో స్వామి వారికి అభిషేకాలు విశేష పూజలు గురు వారం నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్ట వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

ప్రజాశక్తి-కలిగిరి :మండలంలోని కష్ణాష్టమి సందర్భంగా గురువారం కష్ణాష్టమి వేడుకలు కలిగిరిలో వైభవంగా నిర్వహించారు. మండ లంలోని చిన్నారులకు తల్లిదండ్రులు కష్ణుని గోపిక కష్ణుడి వేషధారణలో వెంకట్ దీక్షిత్, గోపిక వేషధారణలో వెంకట తేజశ్విని,అలంకరించుకున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు:స్థానిక ఎస్ ఆర్ ప్రయివేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా జరుపు కు న్నారు. పాఠశాలలో విద్యనభ్యసి స్తున్న చిన్నారులచే గోపిక, కష్ణుడి వేషధారణలు చూపరులకు ఆనందాన్ని కలిగించాయి. ప్రతి పండుగ ప్రాధా న్యత గూర్చి పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ బాషా తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రవికుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం: మండల కేంద్రంలోని తూర్పువీధి ప్రాంతంలో వెలిసియున్న కష్ణమందిరంలో కష్ణాష్టమి వేడుకలు ఎ ఎ ం న ం గా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పరిమళ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు



నిర్వహించారు.భక్తులు శ్రీకష్ణుడి నీ దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రజాశక్తి-సీతారామపురం: కృష్ణాష్టమి వే డ ు క ల న ు ఇంటింటా ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని శ్రీ కష్ణుడి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ వేడుకలలో మాజీ జెడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచల్ బాబు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దొంగ ఓట్ల చేరికపై వినతి

ప్రజాశక్తి-ఎఎస్పేట: దొంగ ఓట్లు చేర్చుతూ.. టీడీపీ సానుభూతి పరుల ఓట్లను తొలగించే ప్రయత్నం నియోజక వర్గంలో వైసీపీ నాయకులు ప్రారంభించారని, అందుకు అధికారులు అప్రమత్తగా ఉండి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని టీడీపీ నాయకులు గురువారం తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షులు అబ్బురి రమేష్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ బుధవారం సంగం సొసైటీ కార్యాలయంలో వైసీపీ నాయకులు మరికొందరు విఆర్ఒలు, వలెంటీర్ లతో రహస్య సమావేశం ఏర్పాటు చేసి ఓట్లు చేర్పులు, మార్పులు చేసే విధంగా ప్రణాళిక చేశారన్నారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అడ్డుకున్నారని, నియోజకవర్గంలో అదే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎవరైనా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో పోటీ చేసి, ప్రజా తీర్పును స్వాగతించాలే తప్ప, దొడ్డిదారిలు, అక్రమ మార్గాలను ఎంచుకోవటం సిగ్గు చేటని విమర్శించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కంచర్ల శ్రీహరి నాయుడు, ఖాజామియా, దేవరాల హాజరుత్తయ్య, పులిమి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-సీతారామపురం: తహశీల్దార్ గా ఎం వి కె సుధాకర్ రావు గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈయన లింగసముద్రం తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తూ సీతారామపురం తహశీల్దార్ గా బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు డిప్యూటీ తహశీల్దార్ షేక్ షాజియా బేగం ఇన్చార్జి తహశీల్దార్ గా వ్యవహరిస్తూ వచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అనంతరం తహశీల్దార్ సుధాకర్ రావు మాట్లాడుతూ మండల అభివద్ధికి కృషిచేస్తామన్నారు. ఎప్పటినుంచో పేరుకు పోయిన రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వం నుండి వస్తున్న ప్రతీ పథకాన్ని ప్రజలకు అందించేలా తనవంతు కషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను మారం రెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ రామి శెట్టి తిరుపతయ్య, డైరెక్టర్ తిరుపాలు, డిప్యూటీ తహశీల్దార్ షాజియాబేగం, వ్యవసాయ అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు.



రికార్డులు పరిశీలిస్తున్న అధికారి

## రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-సంగం: స్థానిక జెడ్పి హైస్కూల్లో కావలి డిప్యూటీ డిఇఒ రఘురామయ్య సందర్శించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనం నాణ్యతతో ఉండాలని సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు.బడి బయట పిల్లలు లేకుండా ప్రతీ పిల్లవాడు బడిలో ఉండే విధంగా గట్టి చర్యలు చేపడుతున్నా మన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ మల్లయ్య, హెడ్మా స్టర్ బుజ్జయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-జలదంకి: పంచాయతీలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి మండల కన్వీనర్ చేవూరు జనార్దన్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, జలదంకి సర్పంచ్ చలంచర్ల అనురాధలు నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేవూరు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం అన్నారు.కార్యక్రమంలో అన్నా రెడ్డి చంద్రారెడ్డి, జ్యోతి రామచంద్రారావు, వాక శ్రీనివాసరెడ్డి, గున్నం రెడ్డి కష్ణారెడ్డి, చంద్రారెడ్డి (బోయలపాడు) పులి వెంకారెడ్డి, ఎం సుధాకర్ రెడ్డి, పి.అంజయ్య పాల్గొన్నారు.

## అన్నదానానికి 'చేవూరి' వితరణ

ప్రజాశక్తి-జలదంకి:స్థానిక శివాలయం వద్ద జలదంకి యూత్ ఆధ్వర్యంలో జరిగే వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నదానం కోసం వైసిపి మండల కన్వీనర్ చేవూరు జనార్దన్ రెడ్డి రూ.5వేల నగదును అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల యువతకు వినాయక చవితికి నగదును అందజేశారు.

## కాంగ్రెస్ విజయం తథ్యం

ప్రజాశక్తి-జలదంకి: భవిష్యత్తులో 2024లో జరిగే ఎన్నికలలో దేశంలో కాంగ్రెస్ పార్టీదే విజయం తథ్యమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలమూరి శివ శేఖర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రథసారథి మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ జూడో యాత్ర చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.

## 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలోని వెలగపాడు గ్రామ పంచాయతీలో "గడప గడపకు మన ప్రభుత్వం "లో భాగంగా గురువారం ఉదయగిరి నియోజకవర్గం ఇన్ఛార్జ్ రాజగోపాల్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గం సభ్యులు రాజగోపాల్ రెడ్డి ప్రతి గడపగడపకు తిరుగుతూ ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్ఛార్జ్ వెంట వార్డు నెంబర్ లు నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన వధువరులకు ఆశీర్వాదన

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలో కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ పర్యటన లో భాగంగాచల్లా శ్రీనివాసులు,సుజాత కుమారుడు చల్లా ప్రకాష్ వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవ రులు "ప్రకాష్ - సుస్మిత"లను ఆశీర్వదించారు.ఆయన వెంట డబ్బుగుంట మాలకొండయ్య , ఏడుకొండలు, హజరత్తయ్యలున్నారు.

## పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కావలి: పట్టణంలోని వెంగళరావు నగర్ నివాసులు వత్తి రీత్యా విదేశాల్లోఉంటున్న సింగర్. రవికుమార్ వారి అక్కయ్య వల్లమేటి.సరస్వతి. మూడో వర్థంతి సందర్భంగా గురువారం కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడం గుంట ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు యూనిఫాం కుట్టు కూలి నిమిత్తం రూ.6500 సంయుక్త సేవా సంస్థ వ్యవస్థా పక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.పలువురు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

## విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని రొంపి దొడ్ల సచివాలయాన్ని ఎంపీడీఓ శ్రీదేవి గురువారం తనిఖీ చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందితో ఆమె మాట్లాడుతూ విధులు పట్ల సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందు బాటులో ఉండి సకాలంలో సమస్యల పరిష్కారంకు ప్రతి ఒక్క ఉద్యోగి కషి చేయాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి అవగాహన లేని వారికి అర్థమయ్యేలా సున్నితంగా తెలియపర చాలన్నారు. మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని కోరారు. కార్యక్రమ ంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి: ఆనకట్ట ట్యాంక్ బండ్ సమీపంలోని పురాతన కష్ణాలయం అభివద్ధికి తన వంతు కషి చేస్తానని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆలయంలో పలు ప్రాం తాలను ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి పర్యాటకంగా అభివృద్ధి కోసం కృష్ణాలయం అభివృద్ధి కి ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులతో అభివద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా గాజుల తాజుద్దీన్ సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర రెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి మట్ల రామయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు పురపాలక పరిధిలోని కాశీనాయన సమీపాన ఉన్న బోగేరు బ్రిడ్జి వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సెబ్ సిఐ నయనతార గురువారం పట్టుకున్నారు. ఫైన్ వేయడం జరిగింది. మొదట మూడుసార్లు పట్టుపడితే పెనాల్టీ విధిస్తామని అంతకుమించి పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు అన్ని శాఖల అధికారుల సహకారంతో కషి చేయాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా నిబంధనలకు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ఎస్ఐ కిరణ్ కుమార్, పాల్గొన్నారు.